తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 223
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 28-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009

## ఉప్పల్‌లో నయా సంచలనం!

- ఐపీఎల్ చరిత్రలో నయా రికార్డు
- 11 ఏండ్ల ఆర్‌సీబీ రికార్డు బద్దలు
- ఎస్ఆర్‌హెచ్ 277-3
- క్లాసెన్, అభిషేక్, హెడ్ వీరవిహారం పోరాడి ఓడిన ముంబై

ఐపీఎల్‌లో నయా రికార్డు! ఇన్నాళ్లు తమ పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను గడగడలాడించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్).. బ్యాటింగ్‌లో దుమ్మురేపింది. ఉప్పల్ స్టేడియంలో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఊచకోత కోస్తూ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డును అందుకుంది... ఐపీఎల్‌లో మరో చిరస్మరణీయ పోరు అభిమానులను కట్టిపడేసింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో సాగిన పరుగుల విధ్వంసకాండలో హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. ...మిగతాది 4 లో




## దేశమంతా మోదీ గాలి వీస్తోంది

- నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు
- ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టండి
- మోదీ వర్సెస్ రాహుల్ గాంధీ మధ్యే ఎన్నికల వార్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు సైతం మోదీ ప్రభుత్వమే కొనసాగాలనుకుంటున్నరు
- రాష్ట్రంలో ఖజానా ఖాళీ.... జీతాలకు డబ్బులిచ్చే పరిస్థితి లేదు
- బీజేపీ ఎంపీలను గెలిపిస్తేనే తెలంగాణకు అత్యధిక నిధులు తీసుకొచ్చే అవకాశం
- జాయినింగ్స్ పై ప్రత్యేక ద్రుష్టి పెట్టండి.. బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి


2లో



## ఇంటి నుంచి కవితకు భోజనం

జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 27

ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు మంగళ వారం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 9 వరకూ ఆమెకు రిమాండ్ విధించగా.. అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో కస్టడీ ముగియడంతో ఈడీ అధికారులు ఆమెను ఉదయం ...మిగతాది 2 లో



## 13న కేసీఆర్ బహిరంగసభ

జయభేరి, హైదరాబాద్, మార్చి 27

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజకవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల ...మిగతాది 2 లో

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి



- బ్యాంకులకు పంట రుణాలు చెల్లిస్తామని ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాలి
- పంటలు ఎండుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదు
- మేడిగడ్డ బ్యారేజ్ వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం చేస్తే ఈ దుస్థితి వచ్చేది కాదు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్
- రైతులను బ్యాంకర్లు అడగకుండా ప్రభుత్వం వారికి గ్యారెంటీ జీవో విడుదల చేయాలి
- బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి ఎండిన పంటల పరిశీలన
- 2లక్షల రుణమాఫీ హామీ ఏమైంది
- ఎకరాకు₹25వేల నష్ట పరిహారం ఇవ్వాలి
- ప్రజలు మార్పు కోరుకున్నది మంచి చేస్తారని..ఇలా కన్నీరు పెట్టిస్తారని కాదు

...మిగతాది 2 లో

## ఖాకీ మాటున ట్యాపింగ్ దందా

జయభేరి, హైదరాబాద్, మార్చి 27:

వాళ్లు ఖాకీలు కాదు.. ఖతర్నాక్ రౌడీలు.. ప్రభుత్వ పెద్దలు చెప్పిందే వారికి వేదం. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని.. ప్రజల కోసం కాకుండా.. అమాత్యుల కోసం పనిచేసి.. ఇప్పుడు కటకటాల్లోకి వెళ్లారు. అయితే ఖాకీ డ్రెస్సు అడ్డంగా పెట్టుకొని చేసిన దారుణాలు, దందాల గుట్టు రట్టైంది. విపక్ష నేతలనే కాదు.. ఇంకా చాలా అంశాలపై జరిగింది ఈ ట్యాపింగ్ దందా. అంతేకాదు కొందరు సూత్రధారుల పేర్లు కూడా బయటికి వచ్చాయి.ఇప్పటివరకు మన మనుకున్నదేంటి.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు విపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేశారు. కానీ విషయం మరింత ఉంది. తవ్వుతున్న కొద్ది అన్ని షాకింగ్ విషయాలే. ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న కీ ప్లేయర్లు కాగా.. ఈ ట్యాపింగ్ టీమ్కు కెప్టెన్లుగా వ్యవహ



రించింది. SIB మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. మాజీ టాస్కోర్స్ డీసీపీ రాధాకిషన్రావు.. వీరు నేతల ఫోన్లు మాత్రమే కాదు. రియల్ ఎస్టేట్ పెద్దలు.. వ్యాపారులు, హవాలా చేసేవారిని కూడా.. టార్గెట్ చేసింది ఈ ట్యాపింగ్ ముఠా.ఏం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? తమ పార్టీ నేతలను ఏమైనా ...మిగతాది 2 లో

## సీఎంఆర్ఎఫ్ మరో కేసు

హైదరాబాద్, మార్చి 27:

**తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్లో గోల్మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. "హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిండు అనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నాం.**

వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తైన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు లేఖ నం. 2290 తేదీ 05122023 ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్ను తర్వాత రోజు 06122023 రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి




సంబంధం లేదు. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై 17122023 నాడు, నార్సింగి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాం. చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదు. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మా కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయంపడింది. ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం." అంటూ ప్రకటన రిలీజ్ చేశారు.

▸▸ మొదటిపేజీ తరువాయి

## కవితకు భోజనం

న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. మళ్లీ తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఈడీ కోరగా అందుకు నిరాకరించిన న్యాయస్థానం కవితకు రిమాండ్ విధించింది. ఇప్పటికే రెండుసార్లు కస్టడీకి ఇచ్చామని.. మరోసారి ఇవ్వలేమని పేర్కొంటూ రిమాండ్ విధించింది.కవితకు ఇంటి నుంచి భోజనం తెచ్చుకునేందుకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. అలాగే, మంచం, పరుపు, బట్టలు, చెప్పులు, దుప్పట్లు, పుస్తకాలను స్వయంగా ఏర్పాటు చేసుకునేందుకు సైతం అంగీకరించింది. పెన్ను, పేపర్లు, మెడిసిన్స్ తీసుకెళ్లేందుకు కూడా అనుమతి ఇచ్చింది. కవిత విజ్ఞప్తి మేరకు ఈ వెసులుబాట్లు ఇచ్చింది. ఈ మేరకు తీహార్ జైలు సూపరింటెండెంట్ కు తగు ఆదేశాలు జారీ చేసిందిమరోవైపు, కవిత బెయిల్ పిటిషన్ పై ఉత్కంఠ కొనసాగుతోంది. తన పిల్లలకు పరీక్షలు ఉన్నందున మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత కోర్టును కోరారు. అయితే, దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈడీ అధికారులు కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని.. పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నట్లు న్యాయస్థానానికి వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1న విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది.కవితను మళ్లీ తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ అధికారులు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. 'కవిత సమాజంలో చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే అవకాశం ఉంది. దీని వల్ల దర్యాప్తునకు తీవ్ర విఘాతం కలుగుతుంది. లిక్కర్ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కవిత పాత్రకు సంబంధించి లోతైన దర్యాప్తు చేస్తున్నాం. ఆర్థిక నేరాల దర్యాప్తు చాలా కఠినమైనది. పథకం ప్రకారమే ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. కవితను జ్యుడీషియల్ కస్టడీకి పంపాలి.' అని ఈడీ కోర్టుకు తెలిపింది. అయితే, ఇప్పటికే రెండుసార్లు కవితను కస్టడీకి ఇచ్చామని.. మరోసారి కుదరదని కోర్టు స్పష్టం చేసింది. కవితకు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఉదయం కోర్టుకు హాజరు పరిచిన క్రమంలో కవిత మీడియాతో మాట్లాడారు. 'నాపై తప్పుడు కేసు పెట్టారు. ఇది మనీ లాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తా. తాత్కాలికంగా నన్ను జైలులో పెట్టొచ్చు. కానీ నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరు. ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి బీజేపీలో చేరాడు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో వ్యక్తి బీజేపీలో చేరారు. మూడో వ్యక్తి రూ.50 కోట్లు బాండ్ల రూపంలో బీజేపీకి ఇచ్చారు.' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, కోర్టుకు వెళ్తున్న సమయంలో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారు.

## రైతులను ఆదుకోవాలి

రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు సాగు నీళ్లు లేక ఎండిపోతుంటే రైతులు కన్నీరు పెడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇతర పార్టీల నాయకులను పార్టీలో చేర్చుకునే సమయం ఉంటుంది కానీ... ఎండిన పంటలను పరిశీలించి, రైతులకు ధైర్యం చెప్పే సమయం కూడా లేదా అని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఎండిన పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం కాఫర్ డ్యాం నిర్మాణం చేసినట్లయితే ఇప్పుడు కరువు వచ్చే పరిస్థితి ఉండేది కాదని...గోదావరి నదిలో ప్రభుత్వ అసమర్థత కారణంగా రోజుకు 5000ల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్నామని పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎర్రటి ఎండల్లో కూడా కాల్వల ద్వారా చెరువులకు నీళ్లు విడుదల చేయించడంలో పంటలు ఎండలేదని.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడు ₹2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడంతో రైతులు పంట రుణాలు తీసుకున్నారని, ఇప్పుడు బ్యాంకు అధికారులు ప్రభుత్వంతో సంబంధం లేదు..తీసుకున్న రుణాలు కట్టాలని రైతుల ఇంటికి వెళ్తున్నారని అన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ₹2లక్షల రుణమాఫీ చేయాలని.. బ్యాంకు అధికారులు రైతుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వం బ్యాంకులకు రుణాలు చెల్లిస్తామని గ్యారంటీ ఇవ్వాలని.. దీనికి సబంధించిన జీవోలను విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు రైతుల ఇళ్ల వద్దకు బ్యాంకు అధికారులు వచ్చే వారని.... మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పాలన చూస్తుంటే పాత రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నది మంచి చేస్తారని అనుకున్నారని...కానీ ఇలా మోసాగిస్తారని ప్రజలు అనుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎండిన పంటలకు ఎకరాకు ₹25వేల చొప్పున పంట నష్ట పరిహారం ఇవ్వాలని...రైతులను ప్రభుత్వం ఆగం చేయొద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ₹2లక్షల రుణమాఫీ, రైతులకు క్వింటాలుకు ₹500ల బోనస్ వంటి హామీలను అమలు చేసేంత వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని...రైతులు అధైర్యపడొద్దని అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్త, బోయినపల్లి శ్రీనివాస్ రావు, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, కచ్చు రాజయ్య, మోహన్, సుదర్శన్, తిరుపతి, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాపింగ్ దందా

సంప్రదిస్తున్నారా? ఎవరెవరు ఏ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు? ఇలా కొన్ని డౌట్స్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారనుకుందాం. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, హవాలా దందా చేసే వారి ఫోన్లను ట్యాప్ చేయడం ఎందుకు? ఇప్పుడీ క్వశ్చనే కాస్త ఇంట్రెస్టింగ్గా ఉంది. ఒక్కసారి ఫ్లాష్బ్యాక్లోకి అప్పుడు టీపీసీసీ చీఫ్గా ఉన్న రేవంత్ రెడ్డి ఆరోపణలను రిమైండ్ చేసుకోవాలి.ఇవే అప్పుడు ఆయన చేసిన అలిగేషన్స్. అప్పటి అలిగేషన్స్కు.. ఇప్పుడు బయటపడుతున్న విషయాలకు లింక్ ఉన్నట్టు అనిపిస్తోంది కదూ. ఫండ్స్ మరే ఇతర పార్టీకి వెళ్లకుండా అడ్డుకోవడం ఫస్ట్ టార్గెట్ అయితే.. ఆ ఫండ్స్ మొత్తం బీఆర్ఎస్కే రావడం సెకండ్ టార్గెట్. ఇదే కాన్సెప్ట్తో ట్యాపింగ్ దందా కొనసాగిందన్న ఆరోపణలకు ఇప్పుడు బలం చేకూరింది. 36 మంది రియల్ఎస్టేట్ బిల్డర్లు.. జ్యువెలరీ వ్యాపారుల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఇదీ అఫిషియల్ ఇన్ఫర్మేషన్.. ఫోన్లు చేయడం.. డబ్బులు డిమాండ్ చేయడం.. ఫలానా నేతతో ఎందుకు మాట్లాడుతున్నావని బెదిరించడం. ఇవీ ఇప్పటి వరకు తెలిసిన విషయాలు.. మరిన్ని విషయాలు బయటికి రావాల్సి ఉంది.ప్రస్తుతం విచారణలో నోరు తెరుస్తున్నారు అధికారులు.. SIB చీఫ్ ప్రభాకర్ రావు చెప్తేనే ఫోన్ ట్యాప్ చేశారు. భుజంగరావు, తిరుపతన్న ఇచ్చిన నెంబర్స్ కూడా ట్యాప్ చేశాను. మా కాన్సన్ట్రేషన్ మొత్తం నేతల కదలికలు, నిధుల సమీకరణ.. సొసైటీ పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న కొందరి ఫోన్లు కూడా ట్యాప్ చేశాం. చేసిందంతా ఉన్నతాధికారులు చెప్పారనే.. ఇదీ పోలీసుల విచారణలో SIB మాజీ డీఎస్పీ ప్రణీత్రావు చెప్పిన విషయాలు. అంతేకాదు హార్డ్ డిస్కు ఎందుకు పనికి రాకుండా డిస్ట్రాయ్ చేసి.. ఆ ముక్కలను వెళ్లి మూసీలో నిమజ్జనం చేశామన్నారు ప్రణీత్రావు.మరో కీలక అధికారి కూడా భుజంగరావు కూడా నోరు తెరుస్తున్నారు. బీఆర్ఎస్కు చెందిన ఓ కీలక నేత ఇచ్చిన నెంబర్స్ను మాత్రమే ట్యాప్ చేశాను. ఆ నేతలిచ్చిన నంబర్స్.. ప్రణీత్రావుకు.. ప్రణీత్రావు ఇచ్చిన ఇన్ఫోని.. మళ్లీ బీఆర్ఎస్ నేతకు అందించాడు. ఈ ఆపరేషన్ అంతా ఎలా జరిగిందో విచారణలో పూసగుచ్చినట్టు చెప్పారు భుజంగరావు.సో.. ఇద్దరి స్టేట్మెంట్స్ను చూస్తే.. బీఆర్ఎస్ నేతలు, ఖాకీ పెద్దలు, వీరి డైరెక్షన్లోనే జరిగింది ఈ దందా అంతా. ప్రస్తుతం రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావులో యూఎస్లో ఉన్నారు. కానీ ఇక్కడ ఇన్వెస్టిగేషన్ మాత్రం ఆగడం లేదు. ఈ ట్యాపింగ్ వ్యవహారంలో వీళ్లంతా పాత్రధారులే.. సూత్రధారులు ఇంకా వేరే వాళ్లు ఉన్నారని. ఇప్పుడదే నిజమైంది. ప్రణీత్రావు నోటి నుంచి ఇప్పటికే పలువురు కీలక నేతల పేర్లు వచ్చాయని తెలుస్తోంది.బీఆర్ఎస్లో కీలకంగా ఉన్న ఆ నేతలకు త్వరలోనే నోటీసులు వెళ్లనున్నాయి. మరి వారి నోటి నుంచి ఎలాంటి ఆన్సర్స్ వస్తాయి. అనేది ఇప్పుడు కాస్త ఇంట్రెస్టింగ్గా మారింది.కానీ ఇక్కడ సమాధానం రావాల్సిన కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. వ్యాపారులను ఎందుకు బెదిరించారు? అలా బెదిరించి వసూలు చేసిన డబ్బులు ఎక్కడికి చేరాయి? ఎవరికి చేరాయి ? ఎవరి డైరెక్షన్లో ఇదంతా జరిగింది ? అనేది ఇప్పుడు కాస్త ఇంట్రెస్టింగ్గా మారింది. ప్రస్తుతం పోలీసుల స్పీడ్ చూస్తుంటే.. అతి త్వరలో వీటికి కూడా ఆన్సర్స్ బయటపడటం.. కొందరు గులాబీ పెద్దలు శ్రీకృష్ణజన్మస్థానానికి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.

# దావత్-ఎ-ఇఫ్తార్.. జబర్దస్త్ దావత్

- ▸▸ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఇఫ్తార్ విందు
- ▸▸ డా.ఎస్ఎం.హుస్సేనీ (ముజీబ్)

✍ **జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ జిల్లా టి ఎన్ జి ఓ ఎస్ యూనియన్ ప్రెసిడెంట్ డా.ఎస్ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో నాంపల్లి లోని గృహకల్ప కార్యాలయంలో దావత్ఎఇఫ్తార్ నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్షులు, సెక్రటరీలు, ప్రాథమిక సభ్యులు, మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మెగా ఈవెంట్లో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేశారు. ఇఫ్తార్ విందు అనంతరం అందరూ పరిశుభ్రమైన విందు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఆరోగ్యం & సంపద కోసం మౌలానా మొహమ్మద్ రియాజుద్దీన్ రక్షబంది, మౌలానా మహమ్మద్ ఖలీముద్దీన్ తో నమాజ్ఎమగ్రిబ్ నిర్వహించి ప్రార్థనలు చేశారు. డాక్టర్ ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్ఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో భోజనం నిర్వహించడం, దేవాలయాల్లో భోజనం ఏర్పాటు చేయడం, అనాథ ఆశ్రమంలో అవసరమైన సరుకులు ఏర్పాటు చేయడం, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు నిర్వహించడం తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యులు, యూనియన్ల మద్దతు అని అన్నారు. ఇఫ్తార్ దావత్లో పాల్గొన్న ఉద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొల్లు కిషన్, TGO ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్, సెక్రటరీ సత్యనారాయణ, TNGOS సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, కొండల్ రెడ్డి, శ్రీమతి శైలజ పాల్గొన్నారు.





## మోదీ గాలి వీస్తోంది

"పార్లమెంట్ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా కరీంనగర్ లో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని నివేదికలొస్తున్నయ్. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై నన్ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నయ్. స్థానిక సమస్యలపైన ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు వాటి పరిష్కారంలో గత బీఆర్ఎస్ తోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పార్టీ నేతలను కోరారు. నరేంద్రమోదీ వర్సెస్ రాహుల్ గాంధీ గా పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని... ఇదే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. బుధవారం మధ్యాహ్నం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇంచార్జీలతో బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది సీహెచ్.విఠల్, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉంది. అన్ని సర్వే నివేదికలు ఇవే చెబుతున్నాయి. బీజేపీ గెలుపులో ప్రధాన భూమిక మీదే. పోలింగ్ నాటికి ప్రతి ఓటర్ ను 7 సార్లు కలవాలి. పోలింగ్ ఏజెంట్ల నియామకంపై దృష్టి సారించాలి. కరీంనగర్ లో సర్వే చేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఈసారి బీజేపీ గెలవాలని కోరుకుంటోంది. ఎందుకంటే కేంద్రంలో మోదీయే ఉండాలని భావిస్తున్నారు. దీనికితోడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు తెచ్చింది నేనే. ఈ విషయాన్ని ప్రజల్లో చర్చ ఉంది. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే... రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ అయ్యింది. ఎన్నికల తరువాత ఉద్యోగులకు జీతాలివ్వడమే గగనం కాబోతోంది. అప్పులకు వడ్డీ కట్టే పరిస్థితి లేదు. వీటితోపాటు ఎన్నికల హామీలు అమలు పెద్ద ఎత్తున నిధులు చాలా అవసరం. మోదీ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే తెలంగాణకు అవసరమైన నిధులు రాబట్టుకునే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ముఖ్యంగా 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాలను ఊరూరా ప్రస్తావించండి... బండి సంజయ్ ను గెలిపించాక మీ కోసం కొట్లాడిండు... వందల కేసులు పెట్టినా, జైలుకు పోయినా వెరవలేదు... పోరాడిండు... బీజేపీ ప్రభుత్వాన్ని తీసుకురావాలనుకున్నడు... కానీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈసారి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించి పోరాడే నాయకులకు అండగా ఉంటామనే సంకేతాలను పంపాలని కోరండి. ఈ విషయంపై ఇంటింటికీ ప్రచారం చేసేలా వాతావరణం ఏర్పరచండి...జాయినింగ్స్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి... బూత్ కమిటీలను పటిష్టం చేయాలి. పన్నా ప్రముఖ్ లను పూర్తిస్థాయిలో రంగంలోకి దించాలి. స్థానిక సమస్యల పరిష్కారంలో గత బీఆర్ఎస్ తోపాటు కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలి... కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమక్కు రాజకీయాలను ప్రస్తావించాలి. పొన్నం, కేటీఆర్ ఒక్కటే. బండి సంజయ్ ను ఓడించడానికి ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించాలని అన్నారు.

## బహిరంగసభ

పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. పార్టీ వీడి పోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఏమన్నారంటే... రంజిత్ రెడ్డి ఎవరో మన పార్టీ సీటు ఇచ్చి, గెలిపించుకున్న తర్వాతే ప్రపంచానికి తెలిసింది. 2019లో రాజకీయాలకు కొత్త అయినా పార్టీలో ఉన్న, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి ఆయనను గెలిపించారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత కూడా ఇచ్చాము. ఈ ఎన్నికల్లో పోటీ చేయను అని పార్టీ ముందు అశక్తతను వ్యక్తం చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటాను అని చెప్పి, కేవలం అధికారం, ఆస్తుల కోసమే రంజిత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని విడిచి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి... అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్లో చేరిన స్వార్థపరుడు. రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెళితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్లపై కాంగ్రెస్ పార్టీలో అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది. సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుంది. అని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారుకాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని అన్నారు. ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని అంటు కితాబు ఇచ్చారు.

# తెలంగాణలో గంజాయి ముఠా

✍ **జయభేరి, హైదరాబాద్, మార్చి 27:**

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసుల నిఘా పెరిగింది. ఎక్కడైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వాహనాలు, మనుషులను చెక్ చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఫోకస్ చేసింది. సైబరాబాద్ SOT పోలీసులు గంజాయి స్మగ్లింగ్ ముఠాని అరెస్ట్ చేసి 30 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ రూ.10,50,000 (10 లక్షల 50 వేల రూపాయలు) ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. అశోక్ లేల్యాండ్ ట్రాలీ ఆటో, FZ బైక్ను వాటితో ప్రయాణిస్తున్న చార్మినార్ ప్రాంతానికి చెందిన అయాన్ అలీ ఖాన్, మొయినుద్దీన్ అనే ఇద్దరు వ్యక్తులను మైలార్దేవ్పల్లి పరిధిలో పట్టుకున్నారు. రాజేంద్రనగర్ SOT ఇన్ స్పెక్టర్ బృందం ఈ గ్యాంగ్ ని పట్టుకుని తనఖీ చేయగా ఆటో ట్రాలీలో లగేజీ బ్యాగులలో దాచిన 30 కేజీ ల గంజాయి లభ్యమైంది. ఒరిస్సాకు చెందిన అయాన్ దీపక్ పాటిల్ అనే గంజాయి స్మగ్లర్ నుంచి 30 కేజీల గంజాయిని భద్రాచలం వద్ద కేజీ రూ. 5,000/ చొప్పున కొనుగోలు చేసినట్లు విచారణలో నిందితులు తెలిపారు. పోలీసుల తనిఖీలకు దొరకకుండా అతని స్నేహితుడు మొయినుద్దీన్ బైక్పై భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు పైలెటింగ్ చేయగా సురక్షితంగా నగరానికి చేరుకున్నారు. మైలార్దేవ్పల్లి పరిధిలో ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. స్మగ్లింగ్ చేసి తీసుకువచ్చిన గంజాయిని కేజీకి రు. 35,000/ చొప్పున స్థానికంగా చిన్న ప్యాకెట్లుగా మార్చి అమ్ముతున్నట్లు నిందితులు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ కారణంగా కేజీ 25 వేలు అమ్మాల్సిన గంజాయిని 35 వేలకు అమ్ముతున్నట్లు నిందితులు చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారి వద్ద నుంచి 30 కేజీల గంజాయి (15 పాకెట్లు ఒక్కొక్కటి 2 కేజీలు) విలువ రూ.10,50,000, రూ. 10 లక్షల విలువైన అశోక్ లేలాండ్ ట్రాలీ ఆటో, 1 లక్ష విలువైన FZ ద్విచక్ర వాహనంతో పాటు 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవ్పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. SOT చేసిన విచారణ లో మొహమ్మద్ అయాన్ అలీ ఖాన్ పై పలు కేసులున్నాయి. పలుమార్లు అరెస్ట్ అయినట్లు పోలీసులు తెలిపారు. నార్సింగి, మేడిపల్లి, లంగర్ హౌస్, మలక్ పేట, సైదాబాద్, మేడిపల్లి పోలీస్ స్టేషన్లలో చైన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయి. ఇతని మీద గతంలో హైదరాబాద్ పోలీసులు PD act కూడా పెట్టారు. గంజాయి స్మగ్లర్ల వివరాలు 1) మొహమ్మద్ అయాన్ అలీ ఖాన్ @ అయాన్ S/o మహమ్మద్ ఖాజం అలీ, వయస్సు 36, Occ కారు డ్రైవర్, R/o H.No. 188646/a/114, ఈడీ బజార్, యాకుత్పురా, రైల్వే బ్రిడ్జి దగ్గర, చార్మినార్, హైదరాబాద్. 2). మహమ్మద్ మొయిన్ ఉద్దీన్ S/o మహమ్మద్ సత్తార్, వయస్సు 38, Occ: డ్రైవర్, R/o H.No.18 8646/b/23/A, జావీద్ నగర్, తాలబ్కట్ట, చార్మినార్, హైదరాబాద్. (పైలట్ ద్విచక్ర వాహనం) కో పెడ్లర్. 3) దీపక్ పాటిల్ R/o ఒరిస్సా (SUPPLIER పరారీలో)

# యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- ▸▸ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ▸▸ ఏప్రిల్ 1వ తేదీలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ▸▸ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా కొనుగోళ్ళు జరపాలి

✍ **జయభేరి, జయశంకర్ భూపాలపల్లి ;**



యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల తో 202324 యాసంగి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికపుడు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలని తెలిపారు. నిబంధనల ప్రకారంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు దాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని, ఉల్లంగన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజా ప్రతినిధులకు చెందిన ఫ్లెక్సీలు, ఫోటోలు లాంటివి లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షేడ్ నెట్ లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలని త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్యాడి క్లీనింగ్ మిషన్లను, తేమా శాతాన్ని కొలిచే మాయిచ్చర్ మిషన్లను, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారుల ద్వారా ధ్రువీకరణ పొందిన కాంటాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లను ఉపయోగించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఒక దానిలో నాణ్యత ప్రమాణాల గురించి , మరొక ఫ్లెక్సీలో అధికారుల ఫోన్ నెంబర్లు, అలాగే రైతులు పాటించవలసిన నిబంధనలు, పాటించకూడని నిబంధనలను సంబంధిత ట్రాన్స్పోర్ట్ నంబర్ ను తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ విస్తీర్ణాన్ని బట్టి కొనుగోలు కేంద్రానికి కావలసిన గన్ని బ్యాగులను ముందే సిద్ధం చేసుకోవాలని కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు ఏ రోజుకారోజు 16 పాయింట్ల తో కూడిన డాటాను తప్పక ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. టాగ్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని ట్యాగింగ్ లేని మిల్లులకు ధాన్యం తరలిస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు కూడా ట్యాగ్ చేయకపోతే దిగుమతి చేసుకోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న వాట్సప్ గ్రూపు ద్వారా అధికారులకు తెలియజేయాలన్నారు.
ఏప్రిల్ 1వ తేదీ కల్ల తప్పకుండా మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు బరోసా కల్పించాలన్నారు. రైతులు ధాన్యం వివరాలకు సంబంధించి ప్రతి కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. వానా కాలం పంట కొనుగోలుని విజయవంతం గా నిర్వహించామని అదే స్ఫూర్తితో యాసంగి పంటను ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్లను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాలు, తేమ, గులకరాలు, మట్టి లాంటివి లేకుండా నాణ్యత పాటించాలని రైతులకు రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాణ్యత కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతులు తమ వెంట పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తీసుకువెళ్ళాలని సూచించారు. వ్యవసాయ అదికారులు క్రాఫ్ బుకింగ్ చేపట్టడం జరిగిందని దీని ద్వారా వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ లు వారి ప్రాంతంలోని రైతులు పండించిన పంటల వివరాలను నమోదు చేశారని దానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరపడానికి సులువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి రైతు వేదికలో, గ్రామపంచాయతీలలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ట్యాగింగ్ లేకుండా ధాన్యాన్ని దించుకోకూడదని, గత సంవత్సరంకు సంబంధించిన స్టాకు మిల్లుల వద్ద ఉంటే వెంటనే వాటికి సంబందించిన వివరాలు తెలియజేయాలని మిగిలిన సిఎంఆర్ ను మే చివరి వరకు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల సమస్యల కోసం పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఆ నంబర్ ను రైతులకు తెలియజేయాలని ప్రతి గ్రామ పంచాయతీ లలో, రైతు వేదికలలో పోస్టర్స్ అంటించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైసుమిల్లులను ఆ మండలానికి సంబందించిన తాసిల్దార్, ఎంపిడివో, వ్యవసాయ అధికారులు ప్రతీ రోజు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. రైస్ రీసైక్లింగ్ అనేది జరగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏదైనా రైతు మద్దుతు ధర కంటే ఎవరైనా తక్కువ దరకు విక్రయించొద్దని, దళారుల బారిన పడి తక్కువకు విక్రయించొద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఓ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని, కొనుగోలు కేంద్రాల ఇన్ ఇన్చార్జ్ లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎస్పీ సింధు శర్మ

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ పత్రిక సమావేశంలో తెలిపారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. జిల్లా సరిహద్దుల్లో అక్రమ మద్యం, పిడిఎస్ రైస్, నగదు రవాణ జరగకుండా ప్రత్యేక నిఘా తో గస్తీ నిర్వహించాలన్నారు. నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ వివరించారు. జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు.



ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగులు, జూదం, మట్కా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యము, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు



తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సింధు శర్మ సూచించారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పి అవార్డులు అందజేయడం జరిగింది.

వారిలో 1.ఎన్. శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిసిఎస్, 2. ఏ.తిరుపయ్య టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, 3.బి. సంతోష్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదాశివనగర్, 4.ఎండి ఉస్మాన్ ఎస్సై సిసిఎస్ 5.సయ్యదుద్దీన్, కిషన్ సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్లు, 6.మైసయ్య, శ్రావణ్ కుమార్, రాజేంద్రకుమార్, గణపతి, రవి, శ్రీనివాస్, స్వామి సిసిఎస్ కానిస్టేబుల్లు, 7.భద్రయ్య, ముఖేష్, శ్రీకాంత్, యోగేష్, మల్లేష్ ఏ ఆర్ హెడ్ కోటర్స్ కామారెడ్డి వారికి అవార్డులతో పాటు అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో డిఎస్పిలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.



## నేడే రక్తదాన శిబిరం

- రక్తదానానికి ముందుకు రండి..

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 27 :**

కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేని కారణంగా రక్తహీనతతో వైద్యశాలకు వచ్చే గర్భిణీ స్త్రీలు,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై వచ్చే వారికి తీవ్రమైన ఇబ్బందులు అవుతున్నాయని వారి ఇబ్బందులను తొలగించడం కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ ఐవిఎఫ్ ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల సరంపల్లి నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామలక్ష్మి,ప్రిన్సిపాల్ అన్నపూర్ణ లు తెలియజేయడం జరిగింది.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 కి సంప్రదించాలన్నారు.

## మన సత్తా ఏంటో చూపించాలి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మర్చి 27 :**

రామారెడ్డి మండలం జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నా రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రామారెడ్డి మండలం సగం కామారెడ్డి నియోజవర్గానికి,సగం గ్రామాలు ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఉండడంతో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వచ్చే 10 గ్రామాల ప్రజలు ఎల్లారెడ్డి వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని. ఏ చిన్న సమస్య వచ్చిన ఎల్లారెడ్డి నియోజకవర్గ వెళ్లాలంటే 50 కిలోమీటర్లు వస్తుందని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో కలిపినట్టయితే రామారెడ్డి మండలంలోని 10 గ్రామాలు రంగంపేట, గొల్లపల్లి, పోసానిపేట్, మోషంపూర్, గిద్ద, గూగుల్ తాండ, రామారెడ్డి, ఈసన్నపల్లి, కన్నాపూర్, కన్నాపూర్ తండా గ్రామాల ప్రజలకు విద్యార్థులకు మేధావులకు అందరికీ అందుబాటులో ఉంటుందని, కామారెడ్డి వెళ్లాలంటే మనకు 10 కిలోమీటర్లు మాత్రమే వస్తుందని ఇది మా కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడడం లేదని దీనిపైన అన్ని పార్టీలను కలుపుకొని ఒక నిర్ణయానికి వచ్చి ఐక్య కార్యాచరాన కమిటీ వేసుకొని వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో మనకు మద్దతు ఇచ్చే పార్టీకి మన సత్తా ఏంటో చూపించాలని, ఏ పార్టీ అయితే రామారెడ్డి మండలం కామారెడ్డి నియోజవర్గంలో కలిపిన వారికి మా మద్దతు ఉంటదని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబాయి ప్రసాద్ ప్రసాద్, లక్ష్మీరాజ్యం, రవి, నర్సింలు, బిక్షపతి పాల్గొన్నారు.



## మాజీ ఎంపిటిసి పై ఒక రిపోర్టర్ తప్పుడు సమాచారంతో బెదిరింపులు..?

- ఈ విషయంపై గ్రామ ప్రజలు ఎంపిటిసి ఇలాంటి పనులు చేయలేదు అంటున్నారు.
- వాళ్లు ఇప్పటినుంచి కాదు ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో గ్రామ ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయం చేసేవారు అంటున్నారు.

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 27 :**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం హస్గుల్ గ్రామంలోని గత కొన్ని రోజులుగా మాజీ ఎంపిటిసి నారాయణ పై నయీమ్ అనే ఒక రిపోర్టర్ డబ్బుల కోసం డిమాండ్ చేస్తున్నాడు.ఇప్పుడు మీరు డబ్బులు ఇవ్వకపోతే మీపై ప్రతి యొక్క న్యూస్ ఛానల్ లో వేయిస్తానని,అంటూ అంతకుముందే కొన్ని డబ్బులు వసూలు చేశారని ఆ ఊరి యొక్క ఎంపిటిసి నారాయణ కూడా తెలిపారు.ఇదిలా ఉండగా నయన్ ఖాన్ న్యూస్ లో ఇలా రాస్తున్నాడు,ఎంపీటీసీ నారాయణ అక్రమ ఇసుక దందా నడిపిస్తున్నారని కొన్ని న్యూస్ పేపర్లో ఇంతకుముందే కొన్ని న్యూస్ ఛానల్ వేయించాడు.కానీ ఎంపిటిసి నారాయణ యొక్క ట్రాక్టర్ 15 రోజుల క్రితం పోలీసులు ఆ ట్రాక్టర్ ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంది.ఎంపిటిసి నారాయణ రిపోర్టర్ నయీం ఖాన్ కు అడిగినంత డబ్బులు ఇవ్వకపోవడంతో ఎంపిటిసి నారాయణ పై ఇలాంటి చేసి చేయలేనటువంటి పై న్యూస్ రాస్తూ జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు దృష్టిలో ఎంపిటిసి నారాయణ యొక్క పేరును అతను చెయ్యనివి చేసినట్లు వేరే వేరే పేపర్లో ఆయన గురించి ఇష్టం ఉన్నట్టు రాస్తూ మన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టిలో కావాలనే ఆయన పేరును ఇలా అసభ్యకరంగా రాస్తున్నారని ఆ ఊరి గ్రామ ప్రజలు తెలిపారు.అంతేకాకుండా గ్రామ ప్రజలు ఇలా తెలిపారు ఎంపిటిసి నారాయణ చాలా మంచివాడు ఎన్నో మంచి పనులు చేసి ప్రజలకు చాలా పనులు చేసి పెట్టారని అని గ్రామ ప్రజలు తెలిపారు.ఎంపిటిసి నారాయణ మాట్లాడుతూ.... ఎలక్షన్ టైం లో ఇంతకుముందు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గంగారం ఎంపిటిసి నారాయణకు ఫోన్ చేసి మీరు లక్ష్మీకాంతరావుకు హస్గుల్ నుండి ఒక ఓటు వేయకండి అని అన్నారు. అయినా కానీ లక్ష్మీ కాంతారావు మేము కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునే బాధ్యత మాది మీరు ఇలాంటి మాట్లాడుతుంటే బాలేదు మీరు అంటూ వార్నింగ్ ఇచ్చి ఫోన్ పెట్టేయండి.మా ఓటు లక్ష్మీకాంతరావు కె అని అన్నారు.హస్గుల్ గ్రామ ప్రజలు మొత్తం కాంగ్రెస్ పార్టీ లక్ష్మీకాంతరావుకె ఓటు వేయించిగెలిపిస్తామని అన్నారు.

## అరబ్ దేశంలో తప్పిపోయిన కామారెడ్డి జిల్లా వాసి

**జయభేరి, కామారెడ్డి, మార్చి 27 :**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గం తాడ్వాయి కేంద్రంలో ఉపాధి లేక దేశం కానీ దేశానికి వెళ్లి తప్పిపోయిన ఉదంతం ఇది.ఎన్నో ఆశలతో డబ్బు సంపాదించి పిల్లలను బాగా చదివించాలని సంతోషంగా జీవించాలని కలలు కన్నాడు.కానీ దురదృష్టవశాత్తు ఆచూకీ లభించకపోవడంతో అసలు బతికి ఉన్నాడో లేదో కూడా తెలియని దయనీయ పరిస్థితిలో ఆ కుటుంబ సభ్యులు ఉన్నారు భార్య పిల్లలు ఒంటరి వారైపోయారు. బాధితుడి భార్య తన భర్త ఆచూకీ కనిపెట్టండంటు కాళ్లు అరిగేల అధికారులు,నాయకుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన బంకొల్ల రంజిత్ వ్యవసాయ పని చేసేవాడు.అతడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు ఎదురు అవడంతో గల్ఫ్ వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.అందుకు వెంకటేశ్వర్లు అనే జంటను సంప్రదించాడు.గల్ఫ్ కు వెళ్లేందుకు అవసరమయ్యే డబ్బును అప్పుచేసి సమకూర్చుకున్నాడు.2024 మార్చి 4 నా దుబాయ్ లోని అరబ్ ఏమిరేట్స్ లోని ముస్తఫా కాలానికి 11 మందితో కలిసి వెళ్లారు. వారికి ఈగల్ కంపెనీలో హోటల్ క్లీనింగ్లో పని కల్పిస్తామని



తీసుకెళ్లిన ఏజెంట్ నాలుగు రోజులు అయినా పని ఇవ్వకపోవడంతో మార్చి 11న బతుకుదెరువు వెళ్లిన వారిని ఇండియాకు పంపిస్తున్నట్లు తెలిపినప్పటికీ రంజిత్ రాకపోవడంతో సదరు. ఏజెంటును సంప్రదించామని తెలిపారు.దీంతో ఆ ఏజెంట్ ను నిలదీయడంతో సరైన స్పందన ఇవ్వకపోగా బాధితుని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ లో ఉంటున్న సన్నిహితులతో రంజిత్ ఆచూకీ కొరకు దుబాయ్ లోని సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించామని అన్నారు. ఎంతో మంది గల్ఫ్ బాధితులకు సహాయం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం తన భర్తకి లభించులకు కృషి చేయాలని ఎల్ఐడి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ ను ఆ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ఉపాధిహామీ పని చేసే వారు మార్చి నెలలో పేరు రాయించుకోవాలి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 27 :**

ఉపాధిహామీ పని చేయదలచిన వారు గ్రామంలో ఉపాధి హామీ పనులు మార్చి 31 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు.పేర్లు నమోదు చేసుకొని వారి పేర్లు ఆన్లైన్ లో నుండి తొలగించబడతాయని అధికారులు తెలిపారు.ఇంకా ఎవరైనా పని కావాలని అనుకునేవాళ్ళు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఏప్రిల్ ఒకటి నుండి పనులు జరుగుతాయి అని ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ తెలిపారు.కావున అందరూ ఉపాదిహామి పనికి వెళ్లేవారు ప్రతి ఒక్కరు ఫీల్డ్ అసిస్టెంట్ దగ్గర పేర్లు నమోదు చేసుకోగలరు.ఉపాధిహామీ పనులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఫీల్డ్ అధికారి ప్రశాంత్ తెలిపారు.

## అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 5కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే అంశంతో మున్సిపల్ కార్యాలయం నుంచి 5 కే రన్ ఇంద్ర గాంధీ స్టేడియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిణతిని చాటాలన్నారు. ఓటు వజ్రాయుధం వంటిదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును తమకు నచ్చిన నాయకున్నిఎన్నుకొని అవకాశం కల్పించిందని సూచించారు. ఏప్రిల్




1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని, పోలింగ్ శాతాన్ని పెంచడానికి తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. కుల, మతాలు, జాతి భేదం లేకుండా రాజ్యాంగం తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే అవకాశాన్ని ఇచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ,కామారెడ్డి ఆర్డిఓ రఘునాథ్ రావు,సిపిఓ రాజారాం, ఎన్నికల నోడల్ అధికారి వెంకటేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, ప్రతినిధులు, యువకులు, ఉద్యోగులు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




## అల్లాపూర్ గ్రామంలో ఇప్పటికీ తీరని నీటి కష్టాలు..?

- నీళ్ల ట్యాంకర్లు దిక్కున్నా అవి మాత్రం ఎస్సీ కాలనికి మాత్రం రావడం లేదు..!
- ఎస్సీ కాలనీలో ఇప్పటి వరకు ఒక్క బోరు కూడా లేదు
- ఎస్సీ కాలనీలో వెంటనే మా యొక్క నీళ్ల బాధను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరుతున్నారు.



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 27 :**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలోని ఇప్పటికీ తీరని నీటి కష్టాలు ట్యాకర్ల ద్వారా ఇంటింటికీ నీటిని కొనుక్కుని దాహం తీర్చుకొని పరిస్థితి ఏర్పడింది,మంచి నీళ్ల కోసం ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న పొలాలో నుంచి నీళ్లు తీసుకురావడంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రజలు అంటున్నారు.అల్లాపూర్ గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఇప్పటికీ ఒక బోరు సెట్ కూడా లేదు మిషన్ భగీరథ వాటర్ వచ్చిన రోజు మాత్రమే గ్రామానికి నీళ్లు జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అల్లాపూర్ గ్రామాన్ని గుర్తించి నీటి కొరత తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## మెగా చలివేంద్రం ప్రారంభించిన వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో మెగా చలి వేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు నీల బిక్షమయ్య మాట్లాడుతూ.. వేసవి కాల దృశ్య ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారనే దృక్పథంతో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు మాట్లాడుతూ పాదాచార్యులు, వాహనదారులు,తదితర ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, వాస వెంకటేశ్వర్లు ఉప్పల శ్రీనివాస్ నీల రవి వాసవి క్లబ్ సెక్రటరీ అతుకూరి అంజనేయులు, ట్రెజరర్ కండే సత్యం, అర్థం రమేష్, లకుమారపు మల్లయ్య, బిల్దే మాధవి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా జోన్ చైర్ పర్సన్ అలంపల్లి పద్మ, వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ మంచి కంటి పద్మ కుంచకూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలంలోని పడమటిపల్లి,పాతాలావత్ తండా గ్రామాల మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100 రోజుల పాలన సంక్షేమ పథకాలను చూసి పార్టీ మారినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఎంపీపీ జాన్ యాదవ్, వివిధ సంఘాల నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణమండపం ఎలక్షన్ లో వాస వెంకటేశ్వర్లు ప్యానెల్ ఘన విజయం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కళ్యాణమండపం ఎన్నికల్లో అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు కార్యదర్శి గుద్దేటి జంగయ్య కోశాధికారి సముద్రాల ఆనంద్ ఎన్నిక కావడం జరిగినది అని ఎన్నికల అధికారులు తాడిశెట్టి నరసింహ పంగునురు లింగయ్య తెలియజేస్తున్నారు ఎన్నికలలో గెలుపొందిన వారికి ధ్రువీకరణ పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ జిల్లా మాజీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య చీదల వెంకటేశ్వర్లు ఇమ్మడి భద్రయ్య వనపర్తి మురళి RVT ఇల్లందుల బుచ్చి రాములు ఇల్లందులో శ్రవణ్ కుమార్ నేలటి ధనంజయ సోమ నరేందర్ గార్లపాటి దామోదర్ బెజవాడ నరేందర్ శీల వెంకయ్య దామెర మురళి దొడ్డి వెంకటేశ్వర్లు దొడ్డి సుధాకర్ కొత్త సుబ్బారావు బిక్కుమల్ల లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కారణంగానే మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి ఓటమి

- రఘు నందన్ రావు



**జయభేరి, హైదరాబాద్ మార్చ్ 26 :**


ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గతంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారానే అరెస్ట్ చేశారని బీజేపీ మెదక్ లోక్ సభ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దీనిని బట్టి 2014 నుంచే ఫోన్ ట్యాపింగ్లు జరిగినట్లుగా అర్థమవుతోందన్నారు. ఆయన మంగళవారం మీడియాతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాట్లాడుతూ... టెలిఫోన్ల ట్యాపింగ్ మీద చిత్తశుద్ధితో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినప్పుడు డీజీపీ, ఎస్ఐబీ చీఫ్ ఎవరున్నారో కూడా చూడాలన్నారు. ఈ వ్యవహారంలో అధికారులను కూడా క్షమించకూడదని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి ముద్దాయిగా కేటీఆర్, రెండో ముద్దాయిగా హరీశ్ రావు, మూడో ముద్దాయిగా సిద్దిపేట మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చాలని డిమాండ్ చేశారు. అసలు నిందితులను ముద్దాయిలుగా చేర్చకపోతే కేసు పూర్తి కాదన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్లను ట్యాపింగ్ చేసే అధికారం ఎవరికీ లేదన్నారు. గత డీజీపీ పీఏ శ్రీనాథ్ రెడ్డి అధికారిక ఖర్చుతో అమెరికా వెళ్లారని వెల్లడించారు. ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదని... ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ కారణంగానే మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓడిపోయినట్లు చెప్పారు.

# ఉప్పల్‌లో నయా సంచలనం!




11 ఏండ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఆర్‌సీబీ రికార్డును బద్దలు కొడుతూ అరుదైన ఘనత సొంతం చేసుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, ట్రావిస్ హెడ్ అర్ధసెంచరీల వీరవిహారంతో ముంబై బౌలర్లను చెడుగుడు ఆడుకున్నారు. ఫోర్లు, సిక్సర్లతో ఉప్పల్‌లో పరుగుల సునామీ సృష్టించడంతో ఫ్యాన్స్ పండుగ చేసుకున్నారు. భారీ లక్ష్యఛేదనలో తిలక్‌వర్మ, డేవిడ్ పోరాడినా..ముంబై విజయాన్నందుకోలేకపోయింది. వేసవి వేళ ఉప్పల్ స్టేడియం పరుగుల జడివానలో తడిసి ముద్దయింది. బుధవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయాన్నందుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, ట్రావిస్ హెడ్ అర్ధసెంచరీల వీరవిహారంతో హైదరాబాద్.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక (2773) పరుగుల రికార్డును సొంతం చేసుకుంది. 11 ఏండ్ల ఆర్‌సీబీ(2635) రికార్డును బద్దలు కొడుతూ హైదరాబాద్ నయా రికార్డు సృష్టించింది. లక్ష్యఛేదనలో ముంబై చతికిలబడింది.

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఐపీఎల్‌లో మరో చిరస్మరణీయ పోరు అభిమానులను కట్టిపడేసింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో సాగిన పరుగుల విధ్వంసకాండలో హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత క్లాసెన్(34 బంతుల్లో 80 నాటౌట్, 4ఫోర్లు, 7సిక్స్‌లు), అభిషేక్‌శర్మ(23 బంతుల్లో 63, 3ఫోర్లు, 7 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(24 బంతుల్లో 63, 9ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీలతో హైదరాబాద్ 20 ఓవర్లలో 2773 రికార్డు స్కోరు నమోదు చేసింది. 17 ఏండ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు. హార్దిక్, కోట్జె, చావ్లా ఒక్కో వికెట్ తీశారు. భారీ లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 2465 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(34 బంతుల్లో 64, 2ఫోర్లు, 6సిక్స్‌లు), టిమ్ డేవిడ్(22 బంతుల్లో 42, 2ఫోర్లు, 3సిక్స్‌లు) రాణించారు. ఉనద్కత్(247), కమిన్స్(235) రెండేసి వికెట్లు తీశారు. అభిషేక్‌శర్మకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. తొలుత టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా..బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను చేసింది తప్పు అని తెలుసుకునేందుకు పాండ్యాకు పెద్ద సమయం పట్టలేదు. ఈ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ తరఫున తొలి మ్యాచ్ బరిలోకి దిగిన హార్డ్ హిట్టర్ ట్రావిస్ హెడ్..ముంబై పాలిట విలన్‌లా మారాడు. ఎదుర్కొన్న మొదటి బంతినే ఫోర్‌గా మలిచిన హెడ్..తన దూకుడు ఏంటో చేతల్లో చూపెట్టాడు. హార్దిక్ పాండ్యా వేసిన రెండో ఓవర్ మొదటి బంతికి ఐదు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద



హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను టిమ్ డేవిడ్ జారవిడిచాడు. దీంతో లైఫ్ దక్కించుకున్న హెడ్ మళ్లీ తిరిగి చూసుకోలేదు. దక్షిణాఫ్రికా యువ బౌలర్ క్వెనా ఎంఫకా మూడో ఓవర్ నుంచి హెడ్ విధ్వంసక రచనకు తెరతీశాడు. వరుస బంతుల్లో రెండు భారీ సిక్స్‌లు, రెండు ఫోర్లతో పరుగుల సునామీకి గేట్లు ఎత్తాడు. ఈ పరుగుల హోరుకు బుమ్రా ఒకింత బ్రేక్‌లు వేసినా లాభం లేకపోయింది. మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (11) నిరాశపరిచినా.. హెడ్ బ్యాటు ఝులిపించడం ఆపలేదు. హార్దిక్ ఐదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో ఈ హార్డ్ హిట్టర్ చెలరేగడంతో స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. తన బ్యాటింగ్ జోరును టాప్‌గేర్‌కు మార్చిన హెడ్..గెరాల్డ్ కొట్జెను రెండు ఫోర్లు, భారీ సిక్స్‌తో అరుసుకున్నాడు. ఈ క్రమంలో 18 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఓ ఎండ్‌లో హెడ్ వీరవిహారం చేస్తే..మరో ఎండ్‌లో యువ బ్యాటర్ అభిషేక్‌శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అగ్నికి ఆజ్యం పోసినట్లు ముంబై బౌలర్లను చీల్చిచెండాడాడు. చావ్లాను లక్ష్యంగా చేసుకుంటూ అభిషేక్ రెండు వరుస సిక్స్‌లతో ఎస్‌ఆర్‌హెచ్ 7వ ఓవర్లోనే 100 పరుగుల మార్క్ అందుకుంది. కోట్జె వేసిన 8వ ఓవర్లో హెడ్ క్యాచ్ ఔట్ కావడంతో రెండో వికెట్‌కు 23 బంతుల్లో 68 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. తిరిగి బౌలింగ్‌కు వచ్చిన ఎంఫకాను ఈ సారి అభిషేక్ రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 16 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇలా ఒకే మ్యాచ్‌లో అభిషేక్, హెడ్ తక్కువ బంతుల్లో 50 పరుగుల మార్క్‌ను అందుకుని హైదరాబాద్ సత్తాచాటారు.



హెడ్, అభిషేక్ ధనాధన్ ఇన్నింగ్స్‌ను తలదన్నుతూ క్లాసెన్..ముంబై బౌలర్లను ఉతికి ఆరేశాడు. ముఖ్యంగా ఎంఫకాను లక్ష్యంగా చేసుకున్న క్లాసెన్ కుర్చీ మడత పెట్టి కొట్టినట్లు కొట్టాడు. ఒక భారీ సిక్స్, రెండు ఫోర్లతో 18 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు. 23 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్న క్లాసెన్..ముంబైకి మరింత ప్రమాదకరంగా మారాడు. బుమ్రా 19వ ఓవర్లో 13 పరుగులకే పరిమితమైనా..షమ్స్ ములానీ ఆఖరి ఓవర్లో క్లాసెన్ రెండు కండ్లు చెదిరే సిక్స్‌లకు తోడు ఫోర్‌తో హైదరాబాద్‌కు ఐపీఎల్‌లో రికార్డు స్కోరు కట్టబెట్టాడు.

పిన్న వయస్సులో ఐపీఎల్ ఆడిన మూడో విదేశీ క్రికెటర్ క్వెన ఎంఫకా.. అతడి వయసు 17 ఏండ్ల 354 రోజులు. అఫ్గాన్ క్రికెటర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్ (17 ఏండ్ల 11 రోజులు) ఈ జాబితాలో ముందున్నాడు. ఓవరాల్‌గా ఈ లీగ్‌లో చిన్న వయసులోనే ఆడిన క్రికెటర్ ప్రయాస్ రే బర్మన్. 2019 సీజన్‌లో ఆర్సీబీ తరఫున ఆడేప్పుడు అతడి వయసు 16 ఏండ్ల 157 రోజులు. రోహిత్ శర్మకు ముంబై ఇండియన్స్ తరఫున 200వ మ్యాచ్. ఒక జట్టు తరఫున 200+ మ్యాచ్‌లు ఆడిన మూడో క్రికెటర్ రోహిత్.. కోహ్లీ (ఆర్సీబీ, 239), ధోని (చెన్నై, 221)లు ముందున్నారు. హిట్‌మ్యాన్‌కు ఇది 245వ ఐపీఎల్ మ్యాచ్.

అభిషేక్ శర్మ 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ. ముంబైతో మ్యాచ్‌లోనే ట్రావిస్ హెడ్ 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. హైదరాబాద్ తరఫున డేవిడ్ వార్నర్ 2015, 17 సీజన్లలో చెన్నై, కేకేఆర్‌లపై 20 బంతుల్లోనే ఫిఫ్టీలు బాదాడు. 10 ఓవర్లకు ఎస్‌ఆర్‌హెచ్ స్కోరు 148/2. ఐపీఎల్ చరిత్రలో ఇదే అత్యుత్తమం. ఇదే మ్యాచ్‌లో ముంబై 141/2 చేసింది. 2021 సీజన్‌లో ముంబై.. హైదరాబాద్‌పై 131/3 చేయడమే ఇప్పటిదాకా రికార్డు.

**స్టేడియం హాజరు: 33,426 మంది**
**హైదరాబాద్ 2773, ముంబై 2465**
**ఐపీఎల్ చరిత్రలో అత్యధికం సిక్సర్లు : 38**
**ఇరుజట్లు చేసిన పరుగులు ; 523**
**ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్లు : ఎస్‌ఆర్‌హెచ్ 277/3 ముంబైపై (2024), ఆర్‌సీబీ 263/5 పుణెపై (2013), లక్నో 257/5 పంజాబ్‌పై (2023)**

**సంక్షిప్త స్కోర్లు :** హైదరాబాద్: 20 ఓవర్లలో 2773 (క్లాసెన్ 80, అభిషేక్‌శర్మ 63, హెడ్ 62, చావ్లా 134, హార్దిక్ 146), ముంబై: 2465(తిలక్‌వర్మ 64, డేవిడ్ 42 నాటౌట్, కమిన్స్ 235, ఉనద్కత్ 247).

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

- మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్
- లాల్ గడి మలక్ పేట్ లోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పదవి విరమణ కార్యక్రమానికి హాజరు

**జయభేరి, మార్చి 27:**



విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని మాజీ ఎమ్మెల్సి కాటేపల్లి జనార్దన్ అన్నారు. మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎం. గోపాల్ కిషన్ రావ్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాటేపల్లి జనార్దన్ TPRTU మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి. శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామిరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం. మోహన్ రెడ్డి లు హాజరై ఆయనను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు.

పదవి విరమణ అనంతరం కూడా గోపాల్ కిషన్ తమ సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో TPRTU కాప్రా, శామిర్ పేట్ మండలాల అధ్యక్షులు ఎస్. మల్లేశం, ఎం. వెంకటేష్, శామిర్ పేట్ మండల మాజీ అధ్యక్షుడు రామిడి భూపాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు బి. ఆశా రాణి, వి. మాధవి, జి. పుష్పలత, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇప్పటివరకు రూ. 2,57,05,390/- నగదు పట్టివేత

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**జయభేరి, హైదరాబాద్:**


జిల్లాలో ఎన్నికల ఎన్ ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఇప్పటివరకు రూ.2,57,05,390 నగదు, రూ.37,05,841 విలువైన ఇతర వస్తువులు, 1386.28 లీటర్ల అక్రమ మద్యంను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం ఆరు గంటల వరకు నిర్వహించిన తనిఖీలలో రూ. 16,19,000 నగదుతో పాటు రూ.1,81,689 విలువ గల ఇతర వస్తువులు, 49.37 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అందులో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రూ.69,000/ , పోలీస్ అధికారులు 15 లక్షల 50వేల రూపాయిల నగదును, రూ.1,81,689 విలువైన ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 13 మంది పై ప్రోహిబిషన్ కేసులు నమోదు చేసి,13 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నగదు, ఇతర వస్తువుల పై 156 ఫిర్యాదులు అందగా పరిశీలించి పరిష్కరించారని, 124 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేసినట్లు రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు.

# మూవీభేరి

# కరీనాకపూర్ కాదట..

## యశ్ టాక్సిక్ క్రేజీ టాక్‌లో నిజమెంత..?







గతేడాది డిసెంబర్‌లో కన్నడ స్టార్ హీరో యశ్ టాక్సిక్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించాడని తెలిసిందే. కేజీఎఫ్ 2 తర్వాత ఎలాంటి సినిమా ప్రకటిస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఈ ప్రకటనతో జోష్ ఇచ్చినట్టైంది. ఈ చిత్రాన్ని నటి కమ్ డైరెక్టర్ గీతా మోహన్‌దాస్ డైరెక్ట్ చేస్తోంది. A Fairy Tale For Grown Ups ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే తాజాగా దీనికి సంబంధించి మరో అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ సినిమాలో కరీనాకపూర్ యశ్ ప్రేయసిగా కనిపించదని, అతడి సోదరి పాత్రలో కనిపించబోతుందని బీటౌన్ సర్కిల్‌లో వార్త ఒకటి చక్కర్లు కొడుతోంది. సోదరుడు, సోదరి మధ్య జరిగే కథాంశంతో టాక్సిస్ ఉండబోతుండగా.. పవర్ ఫుల్ రోల్‌లో కరీనాకపూర్‌ను తీసుకోవాలని గీతామోహన్ దాస్ చాలా ఎక్జయిటింగ్‌గా ఉందట. ఒకవేళ ఈ కథనాలు నిజమైతే.. కరీనాకపూర్‌కు టాక్సిస్ కన్నడ డెబ్యూ సినిమా కానుందన్నమాట. మరి కరీనాకపూర్ సోదరి పాత్రలో నటిస్తే.. యశ్‌కు జోడీగా ఏ భామ కనిపించబోతుంది.. ఇంతకీ ఫీ మేల్ లీడ్ రోల్ ఉంటుందా అంటూ అప్పుడే చర్చల్లో మునిగిపోయారు మూవీ లవర్స్. మరి రానున్న రోజుల్లో ఈ డైలామాలన్నింటికి చెక్ పెట్టేలా యశ్ టీం ఏదైనా క్లారిటీ ఇస్తుందేమోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పై వెంకట్ కే నారాయణ నిర్మించనున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఏప్రిల్ 10న విడుదల కానుంది. యశ్ కెరీర్‌లో ఇది 19వ సినిమా.



# జాబిలమ్మ జాకెట్టేసుకొచ్చింది

అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ బుధవారం తన జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్' నుంచి 'జరగండి..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. శంకర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకానుంది. 'జరగండి జరగండి.. జాబిలమ్మ జాకెట్టేసుకొచ్చెనండి.. జరగండి జరగండి ప్యారడైజ్ పావడేసుకొచ్చెనండి..' అంటూ చక్కటి సాహిత్యంతో ఈ పాట ఆకట్టుకునేలా ఉంది. తమన్ స్వరపరచిన ఈ గీతాన్ని అనంతశ్రీరామ్ రచించగా, దలేర్ మెహందీ, సునిధీ చౌహాన్ ఆలపించారు. ఈ పాటలో నాయకానాయికలు రామ్‌చరణ్, కియారా అద్వాణీ జోడీ చక్కటి కెమిస్ట్రీతో మెప్పించారు. దర్శకుడు శంకర్ తనదైన శైలి భారీ హంగులతో కన్నులపండువగా ఈ గీతాన్ని తెరకెక్కించాడు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 150 థియేటర్లలో ఈ పాటను ప్రదర్శించారు. ఈ చిత్రానికి కెమెరా: తిరుణావుక్కరసు, సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, ఆర్ట్: అవినాష్ కొల్లా, దర్శకత్వం: శంకర్.



# షాకింగ్‌గా టిల్లు 2 క్లైమాక్స్

టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం టిల్లు 2. నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. టిల్లు 2 మార్చి 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో హీరోహీరోయిన్స్ అండ్ టీం ప్రమోషనల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ ఫుల్ బిజీగా ఉంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మూవీ లవర్స్‌కు కిక్కిచ్చే అప్‌డేట్ అందించాడు సిద్దు. టిల్లు 2లో కిక్కిచ్చే కథతో వస్తున్నాం. ట్రైలర్‌లో అది చూపించలేదు. ఈ సారి ఫస్ట్ హాఫ్, సెకండాఫ్ సమానంగా వినోదాన్ని పంచుతాయని చెప్పిన సిద్దు.. ఇంటర్వెల్ బ్యాంగ్ చాలా క్రేజీగా ఉంటుందన్నాడు. ప్రీ క్లైమాక్స్ సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. క్లైమాక్స్ షాకింగ్‌గా ఉండటమే కాదు.. ప్రేక్షకులంతా స్టన్ అవడం గ్యారంటీ అన్నాడు. టిల్లు ఫ్రాంచైజీలో మూడో పార్టు కూడా ఉండబోతుందని సిద్దు తాజా కామెంట్స్‌తో చెప్పకనే చెప్పేశాడా..? తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. టిల్లు 2 నుంచి ఇప్పటికే షేర్ చేసిన ఫన్ ట్రాక్ వీడియో, టికెటే కొనకుండా, రాధికా రాధికా, OhMyLily పాటలకు మంచి స్పందన వస్తోంది. అనుపమపరమేశ్వరన్ టిల్లన్న మ్యాడ్ పార్టీ షురూ అవుతుందంటూ కొత్త పోస్టర్ షేర్ చేయగా.. డైరెక్టర్ మల్లిక్ రామ్.. పోయినసారి కన్నా ఈ సారి గట్టిగా తగిలేటట్టు ఉంది దెబ్బ టిల్లన్నకు. మీ దగ్గరలోని థియేటర్లలో సందడి చేయబోతున్నాడంటూ అంటూ టిల్లు నుదుటన బొట్టు పెట్టుకొని, మెడలో దండతో డ్యాన్సింగ్ మూడ్‌లో ఉన్న పోస్టర్ అందరితో పంచుకున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com